https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శ/క్రవారం / మార్చి 03 / 2023

https://vijayamdaily.com





దేశ ప్రధానినే వణికిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి నిద్రపట్టకుండా చేస్తున్న వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. జనవరి 1, 2023న బీఆర్ఎస్ పార్టీకి రామ్ రామ్ ప్రకటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ నాటి నుంచి చాలా వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నానరు.. అయితే ఆయన వేరే పార్టీలోకి వెళ్తారు..? కాంగ్రెస్ లోకా..? బీజేపీలోకా..? లేదంటే వైసీపీ పార్టీలోకి వెళ్తారా..? అంటూ చర్చ జరుగుతున్న నేపథ్యంలో కొత్త రాగం బయటకు వచ్చింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో కొత్తపార్టీని స్థాపించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.. కొత్త పార్టీ కాదు.. పాత పార్టీ పేరుతోనే రంగంలోకి రావాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా పార్టీని నడిపించబోతున్నారా...? లేదంటే ప్రచారమేనా..? చూద్దాం

2లో..

# బీజేపా..? కాంగ్రెసా..?

## పొంగులేటి వ్యూహమేంటి..?

- ఏదో ఒక్కటి తెల్చే దిశగా పొంగులేటి అడుగులు
- ప్రాంతీయ పార్టీకి నో చాన్స్
- భారీ స్కెచ్ వేసిన మాజీ ఎంపీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మాజీ ఎంపీ పొంగులేటి వ్యూహం ఎవరికి అర్థం కావడం లేదు.. సీనియర్ పొలిటిషయన్లకు, రాజకీయ విశ్లేషకులకే అందని విధంగా పొంగులేటి ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఎవరు ఊహించని విధంగా అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన పొంగులేటి ఇతర పార్టీలో చేరేందుకు సిద్దమైయ్యారని అందరు ఊహించారు.. బీజేపీనా..? కాంగ్రెస్ లోకా..? వైసీపీ లేదా వైఎస్ఆర్ టీపీ లోకా అని అందరు ఊహించారు... ఆయన వర్గీయులు కూడా దాదాపుగా బీజేపీ పార్టీలోకే అని డిసైడ్ అయ్యారు.. కానీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేయడం లేదు.. స్వంత కుంపటి పెట్టుకునే పనిలో నిమగ్నమైనట్లు ప్రచారం జరుగుతోంది..

# సామాన్యుడిపై గ్యాస్ బండ



3లో..

- చిరు వ్యాపారులపై మోయలేని భారం
- ధరలు తగ్గించాలన్న ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

ఖమ్మం (విజయం న్యూస్):
గ్యాస్ ధరలు అమాంతంగా పెంచడం వల్ల సామాన్యులపై తీరం భారం పడుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పీసీసీ మెంబర్ ఖమ్మం నియోజకవర్గం మహమ్మద్ జావిద్ పాల్గొని మాట్లాడారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధరను ఒక్కసారిగా రూ. 350 పెంచడం వల్ల చిన్నిచిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.

# నెల్లిపాక సొసైటీలో అక్రమాలు

(విజయం ఎఫెక్ట్)





రూ.20లక్షల దుర్వినియోగం

విచారణ చేపట్టిన డీసీఓ వెంకటేశ్వర్లు

సీఈఓ రామారావుని సస్పెండ్ చేసిన పాలకవర్గం

(అశ్వాపురం/మణుగూరు-విజయం న్యూస్)
అశ్వాపురం మండలం పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘంలో అక్రమాల పర్వం బట్టబయలైంది.. డైరెక్టర్ల ఫిర్యాదుతో విజయం పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు.

2లో..

# మాటంటే మాటే..!

ఫలించిన మంత్రి పువ్వాడ కృషి



3లో..

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం

జిల్లా అభివృద్ధికి రూ.248కోట్లు మంజూరు చేసిన కేసీఅర్.

జీవో వెచ్చే వరకు నిర్విరామ కృషి చేసిన మంత్రి పువ్వాడ.

మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ప్రజలు..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
సీఎం కేసీఆర్ మాటంటే మాటే..? గతంలో హామీల సంగతేమో..? కానీ.. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ అవిర్భవ సభకు ఖమ్మం వచ్చిన సీఎం కేసీఆర్, వేదిక సాక్షిగా, సభ సాక్షిగా ఖమ్మం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి జిల్లా అభివృద్ధికి బడ్జెట్ కేటాయించారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ అవిర్భావ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తూ జిల్లా ప్రజల సంక్షేమాభివృద్దిని దృష్టిలో పెట్టుకుని, గ్రామ పంచాయతీలు, పట్టణాలు, పలెల్లు, మున్సిపాలటీల అభివృద్ధి ....

# బీజేపా..? కాంగ్రెసా..?

**మొదటి పేజీ తరువాయి..**

ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో 9ఏళ్ల పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14 ఏళ్ల పాటు ఉద్యమ పార్టీ పేరుగా ప్రఖ్యాత గాంచిన 'టీఆర్ఎస్' పార్టీ పేరుతో కొత్త పార్టీని స్థాపించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది..? అందులో భాగంగానే ఆయన ముందునుంచే పక్కా ప్రణాళికతో అడుగులేస్తున్నట్లుగా కనిపిస్తోంది..



అభ్యర్థులను ప్రకటించడం, అందరు పోటీ చేస్తారని చెప్పడం వెనక ఇంత రహస్యం ఉందా..? అని రాజకీయ విశ్లేషకులే ముక్కున వేలేసుకునే పరిస్థితికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకొచ్చారనేది రాజకీయ వ్యూహమే. అందులో సందేహమే లేదు. రాజకీయ వ్యూహానికే నిలువుటద్దమైన సీఎం కేసీఆర్ కే వరసగా షాక్ లిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ విధంగా ఆలోచన చేస్తున్నారో..? చూడోచ్చు.. అయితే ఆయన నిజంగా టీఆర్ఎస్ పార్టీ పెడతారా..? పెడితే ఆ పార్టీ రిజిస్ట్రేషన్ ఏ విధంగా వస్తుంది..? ఎలాంటి ఆలోచన చేస్తున్నారు..? లేదంటే ఇదంతా గాలిలో మేడలాగే ఉత్తుత్తి ప్రచారమేనా..? ఆయన బీజేపీ.. లేదంటే కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తారన్నది మాత్రం **నిజం.. ఆయన వ్యూహమేంటో... మరికొద్ది వివరాలను చదువుదాం..**

బీజేపీ పార్టీకి కొరకరానికొయ్యగా మారిన సీఎం కేసీఆర్ కు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొరకరాని కొయ్యగా మారాడనే చెప్పాలి. జాతీయ రాజకీయాలకు బీఆర్ఎస్ తో వెళ్లిన సీఎం కేసీఆర్ కు అదిలోనే హంసపాదు అన్నట్లుగా పార్టీ స్థాపించిన కొద్ది రోజులకే అత్యంత కీలక నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన వర్గీయులు బీఆర్ఎస్ కి గుడ్ బై చెప్పారు. దీంతో ఒక్కసారిగా బీఆర్ఎస్ పార్టీలో వణుకుపుట్టిందనే చెప్పాలి. ఆయన్ను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఫలితం లేకుండా పోతుంది. శ్రీనివాస్ రెడ్డి రోజురోజుకు ప్రజాభిమానాన్ని చొరగొంటున్నారు. ఏ నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పెట్టిన విఫరీతమైన జనం తరలివస్తున్నారు. అయితేపొగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఆయన బీజేపీ, కాంగ్రెస్, వైఎస్సార్ టీపీల్లో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే ఆయన మాత్రం ఏ పార్టీలో చేరేది ఇప్పటి వరకు స్పష్టతనివ్వలేదు. ఆయా పార్టీల నాయకులతో సుదీర్ఘ చర్చలు చేశారు. కానీ ఏ పార్టీలోకి వెళ్లేది ఇప్పటి వరకు చెప్పలేదు.

### అభ్యర్థుల ప్రకటనే సంచలనం

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీని స్థాపించలేదు.. మరో పార్టీలోకి వెళ్లలేదు.. వేరే పార్టీలోకి వెళ్తామని చెప్పలేదు. కానీ ఆయా నియోజకవర్గాల అభ్యర్థులను మాత్రం స్వయంగా ప్రకటిస్తున్నారు. అంతే కాకుండా కచ్చితంగా వారే పోటీ చేస్తారని, నా అభిమానులు కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరుతున్నారు. ఖమ్మం జిల్లా పరిధిలో కొద్ది రోజులుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. బహిరంగంగా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారు. పినపాకలో మొదలైన విమర్శలు నేటికీ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ఆయన మరో అడుగు ముందుకేసి పినపాక, వైరా, ఇల్లందు, అశ్వరావుపేట, మధిర నియోజకవర్గాలకు తన అభ్యర్థులను ప్రకటించారు. ఈనెల 5న పాలేరు నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న పొంగులేటి పాలేరు అభ్యర్థిని ప్రకటించే అవకాశం లేకపోలేదు.. ఇదిలా ఉంటే.. ఆయా మండలాల్లో పొంగులేటి శ్రీనన్న పేరుతో కార్యాలయాలు ఓపెన్ చేశారు. అయితే ఆయన ఏ పార్టీలో చేరకముందే ఆయన తన అభ్యర్థులను ప్రకటించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది.

### కొత్త పార్టీనా..? లేదంటే..?

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ అడుగులు ఎవరికి అర్థం కావడం లేదు.. ఆయన ఎటువైపు అడుగు వేస్తారో..? లేదంటే బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారో..? ఎవరికి అర్థమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఒక వైపు బీజేపీ పిలుస్తోంది అంటుంటే..? మరో వైపు కాంగ్రెస్ నేతలు రా రమ్మని రారా రమ్మని పిలుస్తున్నారు.. ఏమొద్దు మన పార్టీ నడుపుకోమని వైసీపీ శ్రేణులు ఆహ్వానిస్తుంటే, నాకు కచ్చితంగా పొంగులేటి మాటిచ్చాడు.. నా పార్టీ బాగోగులన్ని ఆయనకు తెలుసు అంటూ వైఎస్ షర్మిళ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇంకేముందే రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్ గా మారింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా బీజేపీ లేదంటే, వైఎస్ షర్మిళ పార్టీలోకి వెళ్లడం ఖాయమనుకున్నారు. కానీ పొంగులేటి మాత్రం తన బాధనంతా కడుపులోని దాచుకుంటూ బయటకు చాలా ఆనందంగా ఉన్నానంటూ వివిధ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. కార్యకర్తలకు భరోసానిచ్చేందుకు సంతోషంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు.. అయితే పొంగులేటి శ్రీనివాస్ ఇప్పటికే ఉమ్మడి ఖమ్మంలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. 5 నియోజకవర్గాలకు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ఏ పార్టీలో చేరిన ఆయన అనుచరులకు టికెట్ ఇవ్వాలనే సంకేతమా..? లేక ఆయనే కొత్త పార్టీ పెట్టి రాష్ట్రంలో కీలక భూమిక పోషించాలనే ఆలోచన నేటికీ అంతుచిక్కడం లేదు. ఇదిలా ఉంటే తాజాగా ఆయన కొత్త పార్టీ పెడుతున్నారని, అందులోనూ బీఆర్ఎస్ కు భారీ షాక్ ఇచ్చేలా తెలంగాణ రైతు సమితి (టీఆర్ఎస్) పేరా పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో టీఆర్ఎస్ అంటే ఓ బ్రాండ్. ఆ పేరుతో ఆయన తన వర్గాన్ని గెలిపించుకొని అసెంబ్లీలో చక్రం తిప్పే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఆయన పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు పొంగులేటి అనుచరులు చెప్పుకుంటున్నారు. టీఆర్ఎస్ అనే బ్రాండ్ తో ఓట్లను సునాయాసంగా కొల్లగొట్టవచ్చనే యోచనలో భాగంగానే తెలంగాణ రైతు సమితి (టీఆర్ఎస్) పేరు ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. చూద్దాం..

### బీజేపీ లేదా..? కాంగ్రెస్ లోకి పొంగులేటి..?

పొంగులేటి అడుగులు ఎలా ఉన్నప్పటికి విజయం పత్రిక ఆయన అంతరాత్మలను పసిగట్టే ప్రయత్నం చేస్తోంది.. ఆయన ప్రధాన అనుచరగణంతో విజయం ప్రతినిధి చర్చిస్తున్నారు.. సుమారు 100 మంది ముఖ్యనాయకులతో విజయం ప్రతినిధి మాట్లాడగా ఏ సందర్భంలో కూడా ఆ పార్టీలోకి వెళ్తున్నారు.. ఈ పార్టీలోకి వెళ్తారు అని చెప్పిన పరిస్థితి లేదు.. ఏ పార్టీలోకి వెళ్లిన ఆయన వెంటే మేము అంటూ స్పష్టంగా క్లియర్ కట్ గా చెప్పేస్తున్నారు. అయితే కొత్త పార్టీ సంగతేంటి అంటే కొత్త పార్టీ అనేది ఆలోచన కూడా లేదని స్పష్టంగా చెబుతున్న పరిస్థితి.. అయితే విజయం సర్వే ప్రకారం కచ్చితంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ లోకి లేదంటే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.. ఇదే విషయాన్ని ఆయన అంతర్గత స్నేహితుల వద్ద చెప్పినట్లుగా కూడా విశ్వసనీయ సమాచారం. ఇక రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో..? చూడాల్సిందే..?

---

# నెల్లిపాక సోసైటీలో అక్రమాలు

**మొదటి పేజీ తరువాయి..**

జిల్లా కోఆపరేట్ అధికారి వెంకటేశ్వర్లు నెల్లిపాక సోసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టగా సుమారు రూ.20లక్షలు అక్రమాలు దుర్వినియోగం అయినట్లు తెలడంతో సోసైటీలో సీఈవోగా పనిచేస్తున్న రామారావును బాధ్యుడిగా చేస్తూ డీసీఓ సస్పెండ్ చేశారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రస్తుత పాలకవర్గంలో 2021-22 ఏడాదిలో అక్రమాలు, దుర్వినియోగం జరిగినట్లుగా కొందరు డైరెక్టర్లు అనుమానించారు. దీనిపై సీఈవో రామారావును వివరాలు అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడంతో ఇటీవలే ఆధారాలతో సహా డైరెక్టర్లు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. ఈ విషయంపై విజయం తెలుగు దినపత్రికలో 'నెల్లిపాక సోసైటీలో అక్రమాలు' అంటూ వార్త ప్రచురితమైంది.దీంతో స్పందించిన జిల్లా సహకర అధికారి వెంకటేశ్వర్లు గురువారం నెల్లిపాక సోసైటీలో విచారణ చేపట్టారు. గతంలో ఎంత ఆధాయం వచ్చింది. ఖర్చుల వివరాలను, 2021-22 అడిట్ రిపోర్టను పరిశీలించారు. దీంతో ఆడిట్లో రూ.20 లక్షలు దుర్వినియోగం అవకతవకలు జరిగినట్లుగా నిర్థారించారు. రూ.15లక్షలు సీఈవో రామారావు లెక్కలు చూపించకపోగా, రూ.5లక్షలను చైర్మన్ లెక్కలు చూపించలేదన్నట్లుగా తెలింది. దీంతో నిధులకు సంబంధించిన అంశాల్లో బాధ్యుడిగా సంఘం సీఈవో రామారావును సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు ప్రకటించగా, సంఘం పాలకవర్గం తీర్మానం చేశారు. సంఘం తాత్కాలిక సీఈఓ గా కార్యాలయం లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న వెంకట్ కు బాధ్యతలు అప్పగిస్తూ పాలకవర్గం తీర్మానం చేశారు. ఈ విషయంపై సీఈఓ రామారావును వివరణ కోరగా సంఘం డబ్బులు అక్రమాలు, దుర్వినియోగం చేయలేదని, కోర్టు విషయాలకు, ఇతర పనులకు వినియోగించడం జరిగిందని, ఎక్కడ కూడా రూపాయి దుర్వినియోగం చేయలేదని, కావాలనే కొందరు మాపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. కచ్చితంగా నిరూపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ తుక్కాని మధు సూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ కమటం సురేష్, తొమ్మిది మంది డైరెక్టర్లు పాల్గొన్నారు.

---

# బ్యాంకులకు నిర్ధేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలోనే పూర్తి చేయాలి

**బ్యాంకర్లకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, మార్చి 2(విజయం న్యూస్):**

బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ డిసిసి/డిఎల్ఆర్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్యాంకుల్లో రూ. 8,936.50 కోట్ల డిపాజిట్లు, రూ. 15,322.24 ల అడ్వాన్సులు ఉన్నట్లు తెలిపారు. 2022-23 సంవత్సరానికిగాను స్వల్పకాలిక పంట రుణాల క్రింద రూ. 2,887 కోట్ల లక్ష్యానికి గాను, రూ. 2,434 కోట్లు, ఏజిజి టర్మ్ లోన్ల క్రింద రూ. 768 కోట్ల లక్ష్యానికి గాను రూ. 1,206 కోట్లు, అగ్రి ఇన్ఫ్రా క్రింద రూ. 164 కోట్ల లక్ష్యానికి గాను రూ. 30 కోట్లు, అనుబంధ రంగాలకు రూ. 780 కోట్ల లక్ష్యానికి గాను రూ. 161 కోట్ల ప్రగతిని, మొత్తంగా వ్యవసాయానికి రూ. 4,599 కోట్ల లక్ష్యానికి గాను రూ. 3,831 కోట్ల ప్రగతి సాధించినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ క్రింద రూ. 518 కోట్ల లక్ష్యానికి రూ. 1,000 కోట్లు, విద్యా రుణాల రూ. 190.96 కోట్ల లక్ష్యం ఉండగా రూ. 20 కోట్లు, హౌజింగ్ రుణాల క్రింద రూ. 446 కోట్ల లక్ష్యానికి గాను రూ. 57 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ. 47 కోట్ల రుణాల లక్ష్యానికి గాను రూ. 93 కోట్లు, మొత్తంగా రూ. 5,801 కోట్ల రుణ వితరణ లక్ష్యానికి గాను రూ. 5,001 కోట్ల ప్రగతిని సాధించినట్లు ఆయన అన్నారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ. 169 కోట్ల రుణాల అందజేత లక్ష్యానికి గాను రూ. 2,719 కోట్ల ప్రగతిని సాధించినట్లు ఆయన తెలిపారు. బలహీన వర్గాలకు రుణాల అందజేతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదార్లకు రుణాలు అందజేయాలన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా అందించే పంట రుణాలు సకాలంలో అందించి వారికి చేయూతను అందించాలని ఆయన తెలిపారు. భూ రికార్డులు లేని చిన్న సన్నకారు రైతులను గుర్తించి, వారికి రుణాలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ జీవో నెం. 58 ద్వారా క్రమబద్దీకరణ చేయబడి పట్టాలు పొందిన వారికి గృహ నిర్మాణ రుణాలు అందించాలన్నారు. సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ త్వరితగతిన చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక కమిటీ సమావేశాల్లో బ్యాంకర్లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. బ్యాంకర్ల నుండి పెండింగ్ యుసి లను వెంటనే సంబంధిత శాఖలకు పంపాలన్నారు. బ్యాంక్ లింకేజీ క్రింద స్వయం సహాయక సంఘాలకు రుణాల లక్ష్యాన్ని వచ్చే మహిళా దినోత్సవం లోగా పూర్తి చేయాలన్నారు. క్రొత్త ఆసరా పెన్షన్లు మంజూరు అయి, ఆధార్ తదితర సమస్యలతో పంపిణీ కాకుండా ఉన్నాయని, వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతకై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డివో అనిల్ కుమార్ కల్బోరే, నాబార్డు డీడీఎం సుజిత్ కుమార్, ఎస్బీఐ ఆర్ఎం నారాయణ, యూబీఐ ఎజిఎం రాజశేఖర్, ఏపీజీవిబి ఆర్ఎం విజయ భాస్కర్ గౌడ్, డిసిసిబి జీఎం నర్మద, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామికి

# రామపాదుకలు వితరణ

### - సుమారు 2500 గ్రాముల వెండి, 200 గ్రాముల బంగారం వితరణ చేసిన ఇంటూరి శేఖర్ రావు-సంధ్య దంపతులు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ(సంతాన సీతారామ) స్వామి దేవాలయంకు అదే గ్రామానికి చెందిన ఇంటూరి శేఖర్ రావు(పోలీస్ శేఖర్)-సంధ్య దంపతులు స్వర్ణ, రజత అభరణాలను వితరణగా అందజేశారు. 19వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీసీతారాముడికి వెండితో తయారు చేయించిన రామపాదుకలు, ఫీఠంను, శ్రీ అంజనేయస్వామికి ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి తమలపాకులదండా తయారు చేయించి ప్రధాన అర్చకులు, ఉత్సవ పూజారులు ముడుంబ సాయిచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులకు అందజేశారు.ఆ



ఆభరాణాలను పూజరులు ప్రత్యేక పూజలతో స్వామివారికి అలంకరించారు. అంతకంటే ముందుగా 14వ వార్షికోత్సవం సందర్భంగా సామ్రాజ్యపట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆ సమయంలో శ్రీసీతారాముడికి 100 గ్రాముల సువర్ణ బంగారు గొలుసు, 100 గ్రామాల సువర్ణ నామాలు, నేత్రాలు, 100 గ్రామాలు సువర్ణ గొలుసు, కేజీ వెండితో గొడుగును అందజేశారు. రూ.లక్షల విలువ చేసే ఈ అభరణాలను శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అందజేయడం చాలా సంతోషంగా ఉందని, దేవుడు ప్రజలందర్ని చల్లగా చూడాలని, భవిష్యత్‌లో మరింత సేవా కార్యక్రమాలను చేసే బాగ్యాన్ని ఆ సీతారామలక్ష్మణ సమేత శ్రీఆంజనేయుడు అందించాలని కోరారు.



# మాటంటే మాటే

మొదటి పేజీ తరువాయి..



చేసేందుకు ప్రత్యేకంగా సీఎం పండ్స్ నుంచి నిధులు మంజూరు చేస్తానని హామినిచ్చారు. జిల్లాలోని ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కు రూ. 50 కోట్లు, ఒక్కో మున్సిపాలిటీలకు రూ.30 కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 కోట్లు చొప్పున మొత్తం రూ.248కోట్లను మంజూరు చేస్తానని హామినిచ్చారు. ప్రకటన చేసి నెల రోజులు పూర్తి కాకముందే సీఎం కేసీఆర్ అనుకున్నమాటకు కట్టుబడి నిధులు మంజూరు చేశారు. ఈ నిధులు మంజూరు కోసం రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎనలేని కృషి చేశారు. అందుకు గాను సర్పంచులు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, అధికారులు సీఎం కేసీఆర్ కు, మంత్రి పువ్వాడ అజయ్ కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ ఇచ్చిన వాగ్ధానం మేరకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్డీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లా అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని అనేక మార్లు ముఖ్యమంత్రి కేసీఅర్ గారు దృష్టి కి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీసుకెళ్లారు. అనేక ప్రభుత్వాలు వచ్చిన పాలకులు కేవలం రాజకీయ అవసరాలకు వాడుకున్నారే తప్ప జిల్లా అభివృద్ధికి ఏనాడూ నిధులు మంజూరు చేయలేకపోయారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగరాభివృద్ధి తరహాలో జిల్లాను చూడాలనే ఆకాంక్షతో జిల్లాకు నిధులు ఇవ్వాలని అనేక మార్లు కేసీఅర్ గారిని వినతి పత్రాలు అందించారు. స్పందించిన కేసీఅర్ గారు జిల్లాకు రూ.248 కోట్లు మంజూరు చేశారు. ఆయా నిధులకు సంబందించి జీవోను ఇచ్చే వరకు వెంటపడి మరీ జీవో ను వచ్చేలా చేశారు. జిల్లాలోని ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కు రూ. 50 కోట్లు, అన్ని సత్తుపల్లి, వైరా, మధిర ఒక్కో మున్సిపాలిటీలకు రూ.30 కోట్లు చొప్పున మొత్తం రూ 90 కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10లక్షల చొప్పున 584 గ్రామ పంచాయతీలకు గాను రూ.58.40 కోట్లు, పెద్దతండా, ఎదులాపురం, కల్లూరు, తల్లాడ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీలకు రూ.10 కోట్లు చొప్పున మొత్తం రూ.50 కొట్లు మొత్తం జిల్లాకు గాను రూ.248.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. జనవరి 18వ తేదిన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవంకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఅర్ గారు ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం చేసిన వాగ్ధానంను నేడు ఆచరణలో చేసి చూపారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభ్యర్ధన మేరకు ఆయా నిధులను ముఖ్యమంత్రి కేసీఅర్ పరిగణనలోకి తీసుకుని కేసీఅర్ ప్రకటించారు. ఇచ్చిన వాగ్ధానం మేరకు ఆయా నిధులను నేడు గురువారం ఉత్తర్వులను వెలువడించింది. ఇందుకుగాను తక్షణమే తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. అభివృధి నిధులు విడుదల పట్ల జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## లంక మల్లారం మంచినీటి సమస్య పరిష్కరించాలి

**మణుగూరు మార్చి 2 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గల మణుగూరు మండలంలో గల లంక మల్లారం పంచాయతీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ కార్యదర్శి కొడిశాల రాములు డిమాండ్ చేశారు, గురువారం బ్రహ్మంగారి గుట్ట (లంక మల్లారం) గ్రామంలో మంచినీటి సమస్యపై ఇంటింటా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత ఆరు రోజులుగా మంచినీరు రాక ప్రజలు అవస్థ పడ్డారన్నారు గురువారం ఆరకొరగా నీరు సరఫరా చేయడంతో చాలిచాలని నీళ్లు వదిలారు అన్నారు బోరు బావులు తదితర మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.లంక మల్లారం మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశారు . మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంచినీటి సమస్య లేదని సభ్యులు తెలిపారు, కానీ దానికి విరుద్ధంగా గ్రామాలలో తీవ్ర మంచినీటి సమస్య ఉండదన్నారు.మండలంలో 14 గ్రామపంచాయతీలో మంచినీటి సమస్య ఉన్నదని అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు టీవీ ప్రసాద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే

**ఏన్కూరు, మార్చి 2 (విజయం న్యూస్)**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే రాములు నాయక్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. నూకలంపాడు,జన్నారం, గార్ల ఒడ్డు, ఏన్కూరు గ్రామపంచాయతీలో పర్యటించిచెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఏన్కూరు గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ షాద్ ఖాసిం, ఎంపీడీవో అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, సర్పంచులు ఇంజం శేషగిరిరావు, చిర్రా రుక్మిణి, భూక్య క్రాంతి, నరసింహారావు, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిపై గ్యాస్ బండ

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యంగా చిన్నచిన్న టిఫన్ సెంటర్లు నడుపుకునే వారు.. తీవ్ర ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. ఇప్పటికే ప్లేట్ టిఫిన్ ధర రూ. 30 ఉంటే.. పెరిగిన ధరల వల్ల.. అది రూ. 40కో లేక రూ. 50 కో చేరుతుందని అన్నారు. అలాగే గ్రుహ వినియోగదాలు గ్యాస్ ధరను పెంచడం సామాన్యులు, పేదలపై తీరని భారం మోపుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్యాస్ ధర రూ. 350 నుంచి రూ. 400 మధ్యలో ఉండేదని అన్నారు. అప్పట్లో ధర పెరిగితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారు రూ. 50 సబ్సిడీ ఇచ్చి ప్రజలను ఆదుకున్నారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపుగా రూ.750 పైనే పెంచి పేదలను దోచేస్తోందన్నారు. కేసీఆర్ సర్కార్ కు పేదలను ఆదుకోవాలన్ని కనీస ఇంగితం లేక.. ధరలను మరింత పెంచేతోందని అన్నారు. కొత్తగా సబ్సిడీ ఇచ్చేది లేక.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని కూడీ ఎత్తేసిందని మండిపడ్డారు. పీసీసీ అద్యక్షుడు రేవంత్ రెడ్డిగారు చెబుతున్నట్లు.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. గ్యాస్ ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తసీకుంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పనిచేస్తుందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకూ కాంగ్రెస్ కార్యకర్తలె ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఏలూరి రజని, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బోయిన వేణు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, సయ్యద్ హుస్సేన్, భోజడ్ల సత్యనారాయణ, బిహెచ్ రబ్బానీ, నూకారపు వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ మైనారిటీ, ఓబీసీ, ఐఎన్టీయుసీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు, జహీర్, సత్యాల వెంకటేశ్వర్లు, గౌస్, మహమూద్, ముజాహిద్దీన్, రుకముద్దీన్, వాసిమ్, అవేజ్, గాధర్ బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీకుమార్, బచ్చలకూర నాగరాజు, దివ్య, పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రీతి మృతికి నిరసనగా కొవ్వొత్తులతో భారీ ర్యాలీ..

**మణుగూరు మార్చి 2( విజయం న్యూస్)**

నేటి ఆధునిక సమాజంలో వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని స్వేచ్ఛ సమానత్వం మానవ సంబంధాలపై నేటి యువతరంలో మార్పు రావాలని వారికి ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు తల్లిదండ్రులు తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టి వారిలో అవగాహన పెంచాలని సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు అన్నారు, ప్రీతి మృతికి నిరసనగా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, భరోసా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త నిర్వహణలో పివి కాలనీలో కొవ్వొత్తులతో భారీ ప్రదర్శన నిర్వహించారు, సి ఈ ఆర్ క్లబ్ లో ప్రారంభమైన ప్రదర్శన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది, పెద్ద ఎత్తున సింగరేణి ఉద్యోగులు, ఇతరులు కూడా ఈ



ప్రదర్శనలో పాల్గొన్నారు, అనంతరం జరిగిన సభలో మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, విద్య మనిషిలో సంస్కారం నేర్పాలే గాని తోటి వారిని అగౌరపరిచి వారిని మానసికంగా వేధించే మానసిక రుగ్మత కొంతమంది నేటి యువతలో ఎందుకు అభివృద్ధి చెందుతుందో అర్థం కావడం లేదన్నారు, వీటిని నిరోధించాల్సిన అవసరం నేటి సమాజంపై ప్రత్యేకించి తల్లిదండ్రులపై గురువులపై విద్యాసంస్థలపై, పోలీసు శాఖపై కూడా ఎంతగానో ఉందన్నారు, భరోసా వెల్ఫేర్ సొసైటీ నుండి స్వరూప రాణి మాట్లాడుతూ నేటి యువతరం పెడధోరణుల పై అడ్డుకోట వెయ్యాల్సిన అవసరం సమాజంపై ఎంతైనా ఉందని మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అందుకు వేదిక కావాలని ఆమె అభిప్రాయపడ్డారు, అనంతరం ప్రీతి చిత్రపటానికి నివాళులర్పించారు , ఈ కార్యక్రమంలో భరోసా గౌరవ అధ్యక్షులు ఎం లింగబాబు సమన్వయకర్తగా వ్యవహరించగా ఏరియా ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఏరియా ఎస్టీ ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ ఇస్లావత్ సతీష్ కుమార్,సభ్యులు భూక్య రాందాస్ , స్వరూప రాణి, తస్లీమ్ , దశరథ్ ,కృష్ణ,వీరన్న,రాములు, జగన్ నాయక్,యంసంజీవ్ రావు, ఎండి అమీరుద్దీన్,ఎండి షాబుద్దీన్, ప్రవీణ్, ముని బాషా, అనిల్ కుమార్, దీపక్ ,శేఖర్ ముజఫర్ ,తిరుపతి, జహీర్ ఖాన్, గుండాల ఉపేందర్, యాకూబ్ పాషా, తులసి, అజీజ్ ,సతీష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎం కేసీఆర్ ఆకాంక్ష: కమల్ రాజు

**- సాగర్ జలాలు ఆఖరి ఎకారం వరకు వస్తాయి**

**- జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**



**(ముదిగొండ/ఖమ్మం-విజయం న్యూస్)**

రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎ కేసీఆర్ ఆకాంక్ష అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. రైతులకు సాగునీటి విషయం లో ఏటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది, రైతులు ఏటువంటి అధైర్యపడొద్దు. ముదిగొండ మండలం కృష్ణాపురం మేజర్ సాగర్ కాలువ వల్లాపురం, అమ్మపేట, గంధసిరి గ్రామల రైతులు సాగర్ కాలువ సమస్యలు ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుని కోరగా నేరుగా రైతులను సమస్యలు తెలుసుకునేందుకు రైతులు,రైతు నాయకులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు పలు సమస్యలు రైతులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి వివరించగా అధికారులకు తక్షణ పరిష్కారం చూపాలి అని రైతుకు ఆందోళన చెందవద్దు,రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతు పక్షపాతి అని తెలియజేశారు, ఈ సందర్భంగా నేరుగ సాగర్ కాల్వకు వచ్చి మా సమస్యలను తెలుసుకుని, చూసి అధికారులతో వివరించినందుకు ముదిగొండ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు తెలంగాణ ద్వితీయ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**మణుగూరు మార్చి 2 (విజయం న్యూస్)**




ఏప్రిల్ 2 ,3 తేదీలలో కొత్తగూడెంలో జరగనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభల ఆహ్వాన సంఘం ప్రచార పోస్టర్ గురువారం ఉదయం కూనవరం గేట్ సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జరిగింది ముఖ్యఅతిథిగా ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు కార్మికుల హక్కుల సాధనకై ఐఎఫ్టీయు అనేక పోరాటాలు నిర్వహించిందని బొగ్గు గని కార్మికుల నుండి బొగ్గు ముఠా వర్కర్ల వరకు వారి తల్లో నాలుగులా ఉండి నిరంతరం వారిలో మమేకమై అనేక హక్కులు సాధించిన చరిత్ర ఐఎఫ్టియుది అని, ఈ నేపద్యంలో నేటి సామాజిక పరిస్థితులు కార్మిక హక్కులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరి మన ముందు ఉన్న కర్తవ్యం బేరీజు వేసుకుని భవిష్యత్ కార్యాచరణకు ముందుకు సాగేందుకు ఈ రాష్ట్ర మహాసభలు ఎంతగానో దోహదపడతాయని ఈ మహాసభలకు ఐఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్, ఆరెల్లి కృష్ణ, జే సీతారామయ్య, విశ్వనాథం, ఎండి రాసుద్దీన్ తదితరులు పాల్గొననున్నారని అన్ని వర్గాల కార్మిక ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు,కె రవికుమార్, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, వి శంకర్, కే వెంకటనారాయణ, టి రామకృష్ణ, టైసన్, జి సాయికుమార్, ఎం రవికుమార్, ఎం వెంకటేశ్వర్లు, వినయ్ కుమార్, ఎం సమ్మయ్య, కే నాగరాజు, జి శ్రీనివాస్, కే శ్రీనివాస్, ఎస్.కె రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుకూరు మండల పరిషత్‌లో 4పోస్టులు ఖాళీ

## ఏడాదిగా ఎదురుచూస్తున్న వైనం

**ఏన్కూర్ మార్చి 1(విజయం న్యూస్)**

ఏనుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏడాదిగా నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల పంచాయతీ అధికారి (ఎం పి ఓ) పంచాయితీ రాజ్ ఏఈ, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ ఉపాధి హామీ పథకం ఈసి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీని మూలంగా ఆయా శాఖల పరిధిలో జరగాల్సిన పరిపాలన వ్యవహారాలకు ఆటంకం కలుగుతున్నాయి. గ్రామపంచాయతీలో జరిగిన జరుగుతున్న వివిధ పనులకు సంబంధించి ఎం పి ఓ పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. పంచాయితీ పరిపాలన సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది.దీనికి సంబంధించిన ఎంపీ ఓ పోస్ట్ ఖాళీగా ఉన్నది. ఇక పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పరిధిలో అభివృద్ధి పనులకు అంచనా వేయటం, పనులుతనిఖీ చెల్లింపుల మొత్తం నిర్ణయించే పి ఆర్ ఏ ఈ పోస్ట్ కూడా ఖాళీ గానే దర్శనమిస్తుంది. గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరా సంపూర్ణ పారి శుధ్యం ఎప్పటికప్పుడు పర్యేక్షించే పరిశీలించే గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగం అధికారి పోస్ట్ కూడా ఖాళీగానే ఉన్నది. ఇక గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించటం పనుల తనిఖీ, కొలతలు,చెల్లింపులు తదితర వాటిని చూడాల్సిన ఏ ఈ పోస్టు ఖాళీగా ఉన్నది.దీనివల్ల వాటి శాఖల పరిధిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మిగతా అధికారులపై అదనపు భారం పడుతుంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది



# హోంగార్డు అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీ

**(ఖమ్మం-విజయం న్యూస్)**

నూతన సంవత్సరం హోంగార్డు అసోసియేషన్ ఆద్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆవిష్కరించారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ ను అభినందిస్తూ ..హోంగార్డు సిబ్బంది సంక్షేమం సంబంధించిన ఆంశలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఆర్ఐ శ్రీశైలం సీఐ సతీష్,హోంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ఉపాధ్యాక్షుడు బంక శ్రీను, నీరజ, కంపెనీ కమాండర్ ఈ.వేంకటేశ్వర్లు, రహీమ్, వెంకన్న, డి రవి, రమేష్ పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు

**ఏన్కూరు, మార్చి 2(విజయం న్యూస్):**

ఈశాన్య రాష్ట్రాల లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా ఏనుకూర్ ప్రధాన కూడలిలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు..త్రిపుర మేఘాలయ నాగాలాండ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలలో బీజేపీ విజయ దుందుభి మ్రోగించడంతో బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరి నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుళ్ల వెంకటేస్వర్లు నాయకులు మోరెబోయిన కృష్ణ గుగులోత్ శశికిరన్ ఈలాప్రోలు వెంకన్న రెంతపల్లి నారాయణ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, టీఆర్ఎస్ గిరిజనుల వ్యతిరేక ప్రభుత్వాలు

### బిజెపి,టిఆర్ఎస్ పట్ల గిరిజనలు అప్రమత్తంగా ఉండాలి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**(కూసుమంచి-విజయం న్యూస్)**

బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు గిరిజనుల వ్యతిరేఖ ప్రభుత్వాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనుల కోసం ఎంతో చేసిందని, గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడంతో పాటు అనేక పథకాలను అందించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. గురువారం కూసుమంచి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇంటింట ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి హాత్ సే హాత్ జోడో యాత్ర పోస్టర్లను అంటించి, వరంగల్ డిక్లరేషన్ పత్రాలను గిరిజన ప్రజలకు అందించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతు ప్రజల సమస్యలను తెలుసుకుంటు గడప గడపకు వెళ్ళి గిరిజనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును వివరించి,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తు హాథ్ సే హాథ్ జోడో యాత్రను కొనసాగిస్తున్నారు..ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మండల నాయకులు యడవల్లి రాంరెడ్డి, మంకెన వాసు, బానోతు రాములు నాయక్, బొంగా నాయక్, బెల్లి శ్రీశైలం, క్రిష్ణమూర్తి, జేరిపోతుల అంజిని, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు, బోయిన వేణు, రామయ్య, మల్లన్న, కృష్ణయ్య, పెద్దిరెడ్డి, ఉపేందర్, రాజు, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తారక రత్నకు నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఇటీవలే మృతి చెందిన ప్రముఖ చలనచిత్ర నటుడు దివంగత నందమూరి తారక రత్న చిత్రపటానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఫిల్మ్ నగర్ క్లబ్ నందు నిర్వహించిన తారక రత్న సంతాప సభ కార్యక్రమానికి హాజరై తారక్ కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సినినటుడు నందమూరి బాలక్రిష్ణతో మాట్లాడారు. వారిని ఓదార్చారు. మంచి నటుడ్ని, మంచి వ్యక్తిని కోల్పోయామని మంత్రి గుర్తుచేసుకున్నారు.

# 7వ రోజు ఇల్లందు పట్టణంలోని హాత్సేహాత్ జోడోయాత్ర

## హాజరైన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ .జి .రవి

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్, భద్రాచలం శాసనసభ్యులు పొడెం వీరయ్య ఆదేశాల మేరకు గురువారం ఇల్లెందు నియోజకవర్గ%శీ% లోని ఇల్లందు పట్టణంలో 7వ రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్నిఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. జి.రవి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక 19,20,21,22వ వార్డులలో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భారత్ జోడో పాదయాత్ర లో భాగంగా రాహుల్ గాంధీ సందేశాన్ని, వరంగల్ సభలో రైతుల మేలుకొరకు తీసుకున్న వరంగల్ డిక్లరేషన్ కరపత్రాలను స్థానిక ప్రజలకు అందించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తీసుకున్న నిర్ణయాలు రూ.500లకే గ్యాస్ సిలిండర్, పేద ప్రజలకు సొంత ఇంటి కల కోసం వారికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరింపజేసి రూ.5లక్షల వరకు ఖర్చు ప్రభుత్వమే భరించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించడం, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ ,ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు పావల వడ్డీ రుణాలు తదితర సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అందరూ ఆదరించి ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవి భద్రం, వాసుదేవ్, బాణాల శ్రీనివాసరావు, ఈశ్వర్ గౌడ్,, బిసి సెల్ అధ్యక్షులు ఆనంద్, ఎస్టీ సెల్ చైర్మన్ నాగరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బి ఎన్ గోపాల్, ఐఎన్టియుసి నాయకులు వెంకట



నారాయణ, నియోజకవర్గ పంచాయతీ పరిషత్ చైర్మన్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ,పసిక తిరుమల్,, శేఖర్,సోను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కమల,మహిళా కాంగ్రెస్ నాయకురాలు సి హెచ్, జ్యోతి, చెంచమ్మ , వందన, ఖాదర్ బాబు,రమేష్, అరవింద స్వామి, సూరజ్ ,బాల ప్రసాద్,రవి, పాష ,ఖాసిం,రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్



### సద్వినియోగం చేసుకోవాలని కోరిన పూనకొల్లు నీరజ

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఖమ్మం నగరం 54వ డివిజన్ వీడిఓస్ కాలనీ నందు కంటి వెలుగు శిబిరాన్ని గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని నివారించదగ్గ అందత్వ రహిత రాష్ట్రం దిశగా రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులపాటు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి పేదవాడికి కంటి చూపు అందించాలని ఉద్దేశంతో జిల్లాలో 55 బృందాలను ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దూరపు చూపు, దగ్గర చూపు పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, రీడింగ్, సైట్ సంబంధించిన కళ్లద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగపర్చుకొని తమ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలలో కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన కళ్లజోళ్లను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేర, వైద్యులు శిరీష, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, స్పెషల్ ఆఫీసర్. శ్రీనివాస్, బత్తుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనలు చేయండి

### పిలుపునిచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమంను నిర్వహించి విజయవంతం చేద్దామని జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు బిజెపి ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరను మరోసారి పెంచినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మార్చి 3న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని శాసనసభ్యుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మండలాల్లో, మున్సిపాలిటీలలో, డివిజన్ లలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న నిరంకుశ పాలనకు తీవ్ర స్థాయిలో వ్యతిరేకరిస్తూ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ హాజరవుతున్నారని తెలిపారు.



# హరితహారం కోసం మొక్కలను సిద్ధం చేయాలి

## 32.477 లక్షల మొక్కలు నాటుడే లక్ష్యం

## ఏ శాఖకు కేటాయించిన మొక్కలను కచ్చితంగా నాటించాలి..సంరక్షించాలి

## సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి 2(విజయం న్యూస్):**

హరితహారం క్రింద మొక్కలు నాటుటకు పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో తెలంగాణ కు హరితహారం కార్యక్రమ అమలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023 సంవత్సరంలో 32.477 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. లక్ష్య సాధనకు శాఖల వారిగా లక్ష్యం ఇచ్చి పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. అటవీ శాఖ ద్వారా 7.6 లక్షలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ద్వారా 10 లక్షలు, నీటిపారుదల శాఖచే 2.477 లక్షలు, వ్యవసాయం, సహకార శాఖల ద్వారా 4.5 లక్షలు, రెవిన్యూ శాఖకు 60 వేలు, పురపాలన,



పట్టణాభివృద్ధి శాఖ కు 4.780 లక్షలు, విద్యా శాఖకు 30 వేలు, పరిశ్రమల శాఖకు 30 వేలు, గనుల శాఖకు 60 వేలు, విద్యుత్ శాఖచే 1.320 లక్షల మొక్కల నాటడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నర్సరీల్లో సీడ్ డిబ్లింగ్, జెర్మేషన్ ప్రక్రియ మార్చి లోగా పూర్తిచేయాలన్నారు. ప్రైమరీ బెడ్ లను బలోపేతం చేయాలన్నారు. రైతుల జాబితా, ఎంత మేర మొక్కల నాటడం చేస్తున్నది కార్యాచరణ చేయాలన్నారు. లే అవుట్ గ్రీన్ స్పేస్, గోళ్లపాడు ఛానల్ పట్టణ ప్రకృతి వనాలు, ఎన్ఎస్పి కాల్వ వెంబడి మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. ప్లాంటేషన్ కు బ్లాకులను గుర్తించి, ఏ సర్వే నెంబర్ లో, ఏ ఏ ప్రదేశాల్లో ఎంత మేర మొక్కల నాటడం చేసున్నది పటిష్ట కార్యాచరణతో వచ్చే సమావేశానికి హాజరవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకట్రాం, ఎఫ్డివో ప్రకాశరావు, మునిసిపల్ కమిషనర్లు రమాదేవి, సుజాత, సునీత, అధికారులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

### సిపిఎం ఆధ్వర్యంలో "మోదీ దిష్టి బొమ్మ" దగ్ధం...




(కూసుమంచి-విజయంన్యూస్)

పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రధాని మోడీ ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడుకి అందుబాటులో లేకుండా పోయిందని.వెంటనే గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనె ఇలా అన్నింటి ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రయివేట్ వ్యక్తులకు తలవంచి మోడీ ప్రభుత్వం సామాన్యుడిపై ధరలపెంపు భారం మోపుతుందని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్ ,మల్లెపల్లి సర్పంచ్ నాగేశ్వరరావు, ఎస్.కె బాబు, చీర్ల రాధాకృష్ణ ,కాకర్ల వీరబాబు, మద్దెల రవి, తెల్ల మేకల మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బంధు ప్రకటించాలి

## 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్




**ఖమ్మం, ఫిబ్రవరి 2(విజయం న్యూస్) :**

రాష్ట్రంలో మైనార్టీలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఖమ్మం నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ 2014 ఎన్నికల సమయంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తాను.. చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇస్తామని లక్షలాది దరఖాస్తులు తీసుకుని తూతూమంత్రంగా కొద్దికే లోన్లు ఇవ్వడంపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమ శాఖకు ఒక ముస్లిం మంత్రిని నియమించకపోడంతోనై మైనార్టీలపై కేసీఆర్ కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్మమతుందని అన్నారు. కార్పోరేషన్ లోన్లతో మైనార్టీలకు పెద్దగా ఒరిగేదేమీ లేదని.. మైనార్టీల సంక్షేమం కోసం మైనార్టీ బంధు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీ బంధు ప్రకటించేదాకా.. పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మైనార్టీలపై చూపుతున్న వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల వివక్షకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సహా ఖమ్మం సిటీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్, సయ్యద్ మహమ్మద్, సయ్యద్ జహీర్, త్రీ టౌన్ మైనారిటీ చైర్మన్ ఎస్ కే ఇబ్రహీం, మొహమ్మద్ అహ్మద్ మొహమ్మద్ షారుక్, ఎస్ కే రియాజ్, సయ్యద్ ఫరీద్, ఎస్ కె ఖలీల్, ఎస్కే సుభాని, ఎస్కే మౌలాలి పాల్గొన్నారు.

# కంటివెలుగును విజయవంతం చేయాలి

### ఇది అందరి బాధ్యత

### సమీక్ష సమావేశంలో వైద్యాధికారులకు ఆదేశించిన కలెక్టర్



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కంటి వెలుగు కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలకనుగుణంగా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికి కళ్ళజోళ్ల పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కంటి వెలుగు పురోగతి, సాధారణ ప్రసవాలు, క్షయవ్యాధి బాధితుల గుర్తింపుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో సాధించిన పురోగతిని, ప్రిష్‌కిప్షన్ కళ్లజోళ్ల పంపిణీ, వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయంకంటే ముందుగానే పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై గర్భిణీకి, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి క్షయవ్యాధి బాధుతులను గుర్తించి బాదితులకు అవగాహన కల్పించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. జిల్లాలో 171 హెల్త్, వెల్ నెస్ కేంద్రాలు గుర్తించినట్లు, ఇందులో 164 ప్రభుత్వ, 7 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో క్రొత్తగా మంజూరైన 53 కేంద్రాలు పోనూ, మిగతా చోట్ల పెయింటింగ్ పనులు చేపట్టి, పూర్తి చేయాలని, లోగో, ఇతర సూచనలు సమాచారం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. బి. మాలతీ, ఉప వైద్య, ఆరోగ్యాధికారి డా. రాంబాబు, డా. సైదులు, డా. సుబ్బారావు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్లచెరువులో సిసి రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందాళ

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, సీసీ రోడ్లను ఎమ్మెల్యే వీధి వీధి తిరిగి పరిశీలించారు.జీళ్ళచెరువు బస్టాండ్ సెంటర్ నుంచి మందుల బజార్ వరకు నూతనంగా నిర్మాణం చేసిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం జీళ్ళచెరువులోని పురాతన దేవాలయం శివాలయంలో పూజలు చేశారు. ఆలయ అర్చకుడు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శేఖర్, మండల పార్టీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, గ్రామ సర్పంచ్ కొండ సత్యం, ఎంపిటిసి అంబాల ఉమా శ్రీను, ఉపసర్పంచ్ గోపి హరినాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం, గ్రామ నాయకులు రమేష్, బొడ్డు నరేందర్, గ్రామ పెద్దలు, ఇతర నాయకులు పాల్గొన్నారు..